RNI NO : APTEL/2013/54450

నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com అక్షరనిజం నగరనిజం తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 13 | సంచిక : 39 | రంగారెడ్డి | సంపాదకులు : ఏలె. పురుషోత్తం | 2 శుక్రవారం,మే,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## చిన్నారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



ఖమ్మం: మే 1( నగర నిజం ప్రతినిధి ): ఎదులాపురం మున్సిపాలిటీ, ఎదులాపురం నందు రాయల.బుచ్చిరాములు (లేటు) కుమార్తె చిన్నారి రాయల.సంజన13 స,ఇటీవల యాక్సిడెంట్ కు గురై కాలు ఫ్రాక్చర్ అయి ఖమ్మం లోని ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొంది వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వంతు సహాయంగా 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.వారికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి,ఎదులాపురం మున్సిపల్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,టేకుమట్ల శ్రీను మధు సిద్దు నవీన్ తదితరులు పాల్గొన్నారు

## ఆకుల మైలారంలో ఘనంగా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు



కందుకూరు,మే1(నగర నిజం) :ఆకుల మైలారంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బుట్టి బాలరాజ్,భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు పోల్కం శ్రీరాములు మాట్లాడుతూ,పట్టణంలో చికాగో నగరంలో 198 ఏళ్ల క్రితం అని గంటల తగ్గింపు కోసం కంపెనీ కార్మికులు లక్షల సంఖ్యలో ధర్నా నిర్వహించగా యాజమాన్యం పోలీసులతో కుమ్మక్కై విచక్షణారహితంగా జరిపిన పోలీస్ కాల్పుల్లో వందలాది మంది కార్మికుల నేలపాలై కార్మికుల రక్తం ఏరులై పారుతుంటే తన చొక్కాను రక్తంలో ముంచి కార్మికుని ఎత్తిన జెండా దించకుండా మిగతా కార్మికులు చేయి చేయి కలిపారన్నారు.మా ప్రాణం పోయినా సరే తమ సాధన కోసమే ఎర్ర జెండా పోరాడుతున్నాను.వారికి జీవితాలను బలి చేసుకున్నా మట్టి పోరాడే ఫలితంగా 18 గంటల పని విధానం వచ్చిందని కార్మికులు అనేక రకాల పోరాటాలు చేసి చట్టాలు కార్మికులకు అనుకూలంగా తెచ్చుకున్నారని మర్చి పోరాటాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నీరుగారిస్తున్నాయని వారు మండి పడ్డారు.మేడే సందర్భంగా కార్మికుల చైతన్యాన్ని చాటడం కోసం పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్పవని నాడు అమరులు ఇచ్చిన స్ఫూర్తితో భారత దేశంలో మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తూ భవన నిర్మాణ కార్మికులకు ఏర్పాటు చేసిన బోర్డు నిధులను ఖర్చు పెట్టకుండా ఇతర వాటికి మళ్ళించడం ఎంతవరకు సబబని కార్మికులకు రక్షణగా ఉండే చట్టాలను కాపాడుకోవడం కోసం మరో చికాగో నగర పోరాటాన్ని నిర్వహించవలసిన అవసరం ఏర్పడిందని వారు పేర్కొన్నారు.ఈ నెల 20వ తేదీన సార్వత్రిక సమ్మెతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల కాలం తీర్చడం కోసం అన్ని కార్మిక సంఘాలు ఐక్య పోరాట వేదికగా ఏర్పడి సమ్మెలోకి దిగబోతున్నాయని తెలిపారు.ఆ యొక్క సమ్మెలో కార్మికులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులందరూ మే డే కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఈపీఎఫ్ పార్టీ మండల కమిటీ సభ్యులు నోముల నరసింహ,భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గండు మహేందర్,సిపిఎం పార్టీ ఆకుల మైలారం శాఖ కార్యదర్శి భరత్, గండు చంటి,గురిగి జంగయ్య,గ్రామ పెద్దలు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

- ఆత్మీయంగా పలకరించుకున్న స్నేహితులు,ఉపాధ్యాయులు
- గురువులను ఘనంగా సన్మానించిన పూర్వ విద్యార్థులు



కందుకూరు,మే 1(నగర నిజం) :పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 2004-2005 కందుకూర్ జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులు గురువారం రోజున ప్రకృతి రిసార్ట్స్‌లోపూర్వ విద్యార్థులందరూ కుటుంబాల పిల్లలతో కలిసి విచ్చేసి పాత జ్ఞాపకాలను చెప్పుకుంటు అందరూ కలిసిమెలిసి భోజనాలు చేసి ఆనందంగా గడపడం జరిగింది. అంతకుముందు పూర్వ విద్యార్థులు కార్యక్రమానికి వచ్చేసిన ఉపాధ్యాయులను పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి గురువులకు పాదాభివందనం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి,ఆనంద్ కుమార్,ఆయబ్,కర్ణాకర్,లక్ష్మారెడ్డి,కనూక మహాలక్ష్మి,లక్ష్మి,బురాన్ విద్యార్థులు ఆర్.శేఖర్, ఎ.ఉదయ్, జి.రామకృష్ణ,కె. ప్రభాకర్.బొడ్డు మహేందర్ రెడ్డి.కె.ప్రభాకర్ రెడ్డి,వి.లక్ష్మణ్,బి.విజయ్,ఆర్.రామకృష్ణ బొక్క సురేందర్ రెడ్డి.నాగేశ్వర్,టి ప్రసాద్,బి. నవీన్,టి.శశిరేఖా,రూప సహ తోటి స్నేహితులు పాల్గొన్నారు.

## చికాగో అమరవీరుల స్ఫూర్తితో

- 139 వ మేడే
- కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లా ను రద్దుకై పోరాడుదాం




ఖమ్మం: మే 1,( నగర నిజం ప్రతినిధి ): తల్లాడ మండల కేంద్రంలో టి యు సి ఐ ఆధ్వర్యంలో 139వ మేడే అరుణపతాక జెండాను తల్లాడ ఏరియా అధ్యక్షులు పటాన్ నాగులు మీరా ఎగరవేయడం జరిగింది. అనంతరం పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ జిల్లా సహాయ కార్యదర్శి డి శ్రీనివాసరావు ఎస్కే లాల్ మియా డి రమణ నాగేశ్వరావు నరేష్ రాఘవ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కే వెంకటేశ్వర్లు దేవదానం కృష్ణారావు రామకృష్ణ శ్రీను వెంకటేశులు రాంబాబు జగన్ కోటేశ్వరరావు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ చేసిన బీసీ జనగణనకు శాస్త్రీయత లేదు -ఈటల రాజేందర్-



హైదరాబాద్ మే 1 (నగరనిజం న్యూస్ )కాంగ్రెస్ చేసిన బీసీ జనగణనకు శాస్త్రీయత లేదని, మాలకజగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. జనాభా తగ్గించి చూపించి బీసీ సంఘాలు ఆ జనగణన బంగాళాఖాతంలో వేసాయని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్నప్పుడు జనగణన చేయలేదు కానీ ఇప్పుడు చేయాలని డిమాండ్ చేయడం సిగ్గుచేటన్నారు. ఒడ్డు ఎక్కేదాక ఓడ మల్లన్న, ఎక్కాక బోడమల్లన్న అనేది కాంగ్రెస్ కి అలవాటని దుయ్య బట్టారు. మోదీ గారు మాట ఇస్తే దేశమంతా నమ్ముతుంది. కేంద్రం చేసే కులగణన బీసీలలో రాజకీయ సామాజిక ఆర్థిక విద్యా పరంగా వరంగా మారుతుంది. నిజమైన సామాజిక న్యాయం అందిస్తున్న పార్టీ ఒక్క బీజేపీ మాత్రమే నాన్నారు.

## అసంఘటిత కార్మీకులకు కనీసం పది రోజుల పని దినాలు కల్పించాలి

- మే డే సెలెబ్రేషన్స్‌లో జై స్వరాజ్ పార్టీ జాతీయ అధికార ప్రతి నిధి యామిని లక్ష్మి డిమాండ్



హైదరాబాద్ మే 1 (నగరనిజంన్యూస్): అసంఘటిత కార్మీకుల కు కనీసం పది రోజుల పని దినాలు కల్పించాలని మే డే సెలెబ్రేషన్స్ లో జై స్వరాజ్ పార్టీ జాతీయ అధికార ప్రతి నిధి యామిని లక్ష్మి డిమాండ్ చేశారు. కార్మీకుల దినోత్సవ సందర్భంగా రాంనగర్ చౌరస్తా లో కార్మిక జండా ను ఎగురవేసారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భవన నిర్మాణం అసంగటిత కార్మీకులకి కచ్చితంగా పని కల్పించాలని, వారి పిల్లలకి వసతి, చదువు, ఆహారం.. ఏర్పాట్లు ప్రభుత్వం చెయ్యాలని రేవంత్ రెడ్డి ని డిమాండ్ చేసారు.జై స్వరాజ్ తెలంగాణ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ మెంబెర్ లక్ష్మి నారాయణ మాట్లాడుతూ కార్మిక కార్డులు 60 సంవత్సరాలకి రద్దు చేసారని.. ఆలా కాకుండా పొడిగించాలని డిమాండ్ చేసారు..ఈ కార్యక్రమం లో ఈశ్వర్, కన్నయ్య, బాల రాజు, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు జై స్వరాజ్ పార్టీ అధ్యక్షులు కాసాని శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు గోల్కొండ రత్నం మే డే శుభాకాంక్షలు తెలియచేసారు.

## కాచిగూడ రైల్వే స్టేషన్‌లో కూలీల కార్మికుల దినోత్సవం



హైదరాబాద్ మే 1 (నగర నిజం న్యూ స్) మే డే సందర్భంగా కాచిగూడ రైల్వే స్టేషన్ లో పనిచేసే కూలీ ల తో శివసేన మరియు కామ్ ఘర్ సేన ఆధ్వర్యంలో కార్మికుల దినోత్సవం వేడుకలు జరుపుకున్నారు. పోరాటాల ఫలితంగా కార్మిక లోకంలో చైతన్యం వెల్లివిరిసిందని, కార్మికులు తమ హక్కులను సాధించుకున్న రోజు ఇది అని శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రాథనా కార్యదర్శి ఆంధ్రపు సుదర్శన్ అన్నారు. ఊ.కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకెళ్లదని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం మరియు రైల్వే సంస్థ కూలీలను ఆదుకోవాలని దిమా చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ చేతుల మీదుగా కేక్ కట్ చేసి శాలువాల తో సన్మానించారు. ఈ కార్యకరకం లో రాష్ట్ర అధికార ప్రతినిధి మహేష్,నగర ఉపాధ్యక్షులు వంశీధర్,కన్నయ్యా సాహు వీరేష్,శ్రీనివాస్ మల్లేష్ శ్రీశైలం సి హెచ్ మల్లేష్ వెంకటేష్ రమేష్ పవన్ మహేష్ ఈ మల్లేష్ నర్సింహా శేఖర్ రాజు గోపాల్ అశోక్ మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన చేయాలని నిర్ణయించడం చరిత్రాత్మకం

## - ప్రధానమంత్రికి ఆర్. కృష్ణయ్య కృతజ్ఞతలు-

- సుప్రీం కోర్టులో వేసిన కేసును ఉపసంహరణ



హైదరాబాద్ మే 1 (నగర నిజం న్యూస్ )కేంద్ర ప్రభుత్వం వచ్చే జనగణనలో కులగణనను చేయాలని నిర్ణయం తీసుకోవడం పట్ల 40 బి.సి సంఘాలు, కుల సంఘాలు హర్షం వ్యక్తం చేశారు. ఇది చారిత్రాత్మకమైన నిర్ణయం అన్నారు. బీసీ సంఘాల, బీసీ -ప్రజల మనోభావాలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గుర్తించి చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాము అన్నారు. ప్రధానమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.ఆర్ ఎస్ ఎస్ చీఫ్ మోహన్ భగత్ కు కృతజ్ఞతలు తెలిపారు.75 కోట్లకు పైగా ఉన్న బీసీ వర్గాల చిరకాల డిమాండ్ను కేంద్రం గౌరవించినట్లుగా ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. 1931లో బ్రిటిష్ ప్రభుత్వం తీసిన లెక్కల తరువాత నరేంద్ర మోడి ప్రభుత్వం సాహసిపోతా నిర్ణయం తీసుకుందని ప్రశంసించారు.కుల గణన తర్వాత బీసీలకు చట్టసభలలో 50% రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ. జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు పెంపు వంటి నిర్ణయాలు కూడా తీసుకుంటారని కృష్ణయ్య ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీల ఆశలకు ఆశయాలకు అలాగే డిమాండ్లకు అనుగుణంగా ప్రధానమంత్రి నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.బీసీలకు రిజర్వేషన్లను జనాభా గ్రూపులుగా వర్గీకరణ చేయడానికి ప్రత్యేక సంక్షేమ పథకాల రూపకల్పన, అవసరమైన బడ్జెటు కేటాయింపు, కార్యాచరణ ప్రణాళిక అమలులో ముందడుగు వంటివాటికి మార్గం సుస్పష్టం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల స్థానాలను కేటాయించడానికి ఉపయోగపడుతుంది.ఇది సామాజిక న్యాయ చరిత్రలో ముందడుగుయని వ్యాఖ్యానించారు. దీనితో బి.సి.ల లెక్కలు పక్కగా ఖచ్చితమైన సంఖ్య తెలుపుతారు.బి.సి సంక్షేమ సంఘం అధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా చేస్తున్న చేస్తున్న ఉద్యమ ఫలించింది. గత 30 సంవత్సరాల కాలంలో 160 సార్లు ఢిల్లీలో వందల సార్లు హైదరాబాద్ లో ఉద్యమాలు, సభలు పెట్టమన్నారు.సుప్రీం కోర్టులో వేసిన కేసును ఉపసంహరణజనగణనలో కులగణన చేయాలని సుప్రీం కోర్టులో జాతీయ బి.సి సంక్షేమ సంఘం వేసిన కేసును ఉపసంహరించుకోవాలని నిర్ణయించారు. నేడు కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కులగణన చేయాలని నిర్ణయించినందున ఉపసంహరించుకోవాలని నిర్ణయించినట్లు కృష్ణయ్య తెలిపారు.

## జవహర్‌నగర్‌లో 139వ మే డే ర్యాలీ జండా ఆవిష్కరణ






నగర నిజం న్యూస్ మే(1) జవహర్ నగర్ కార్పొరేషన్ లో వివిధ కాలనీలో జెండా ఆవిష్కరణలు చేయడం జరిగింది మరియు కోళ్ల ఫారం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఆటో ర్యాలీ జరిగింది.ఈ కార్యక్రమం కాప్రా మండల కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి దర్శనం యాదగిరి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలోముఖ్యఅతిథిగా మేడ్చల్ నియోజకవర్గం కార్యదర్శి తోటపల్లి శంకర్ ఎక్స్ ఎంపిటిసి హాజరైనారు వారు మాట్లాడుతూమే డే అంటే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం అని కూడా పిలుస్తారు చాలా దేశాల్లో మే డేని సెలవు దినంగా ప్రకటిస్తారు ఈ కార్మిక దినోత్సవం అనుభవాన్ని ఏ ఒక్క దేశానికో సంఘటనకు ముడిపెట్టలేమని 1986షికాగో లోని హే మార్కెట్లో జరిగిన కార్మికుల ప్రదర్శన ఈ మేడే పుట్టుకకు పునాది వేసిందని చెబుతారు కార్మికులకు ఎనిమిది గంటల పని దినాలనుగుర్తించి నినాదిస్తూ 1886 మే 1న చాలామంది కార్మికులు పోరాటం చేపట్టారు దానికి మద్దతుగా నాలుగు రోజుల తర్వాత చికాగోలోని హే మార్కెట్లో చాలామంది ప్రదర్శన నిర్వహించారు కానీ ఆ ప్రదర్శన ఉధృతంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారు ఆ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలు నిరసన ప్రదర్శనలు చోటు చేసుకున్నాఈ 1890 మే 1న బ్రిటన్ లోని హైడ్ పార్కులు చేపట్టిన ప్రదర్శనకు దాదాపు 3 లక్షల మంది కార్మికులు హాజరయ్యారు రోజుల్లో కేవలం ఎనిమిది గంటలు మాత్రమే పని వేళలు ఉండాలని ఆ ప్రదర్శనలు పాల్గొన్నవారు ప్రధాన డిమాండ్ ఆ పైన అనేకం దేశాలలో ఇదే నినాదంతో ప్రదర్శనలు జరిగాయి క్రమంగా చికాగోలు జరిగిన కార్మిక ప్రదర్శనలు చనిపోయిన వారికి గుర్తుగా మే ఒకటిని కార్మిక దినోత్సవం గా జరుపుకుంటున్నాము ఈ కార్యక్రమంలో సిపిఐ కాప్రా మండల కార్యదర్శి దర్శనం యాదగిరి గిరిజన సమైక్య అధ్యక్షురాలుశ్యామల లత.జిల్లా ప్రధాన కార్యదర్శి వి స్వరూప నాయక్ ఏఐటిసి మండల అధ్యక్షులు అంబాల ఎల్లయ్య దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శి శిలుముల మల్లేశం.మహిళా సమైక్య కాపుర మండల అధ్యక్షులు కోదాసి జయమ్మ సిహెచ్ మాధవి డి మల్లిక .జిల్లా గిరిజన సమైక్య నాయకులు రాజు నాయక్ సిపిఐ నాయకులు కే కురుమయ్య కే సూర్యం . నాని.సురేష్ఏఐటిసి నాయకులు బద్రీ నాయక్ మహిళా సమైక్య నాయకులుతదితరులు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నల్లంపల్లి సొసైటీ డైరెక్టర్



(నగర నిజం ) సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం యూసుఫ్ పూర్ గ్రామంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని నల్లంపల్లి సొసైటి డైరెక్టర్ రమేష్ పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా రమేష్ పాటిల్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 6 గారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ప్రభుత్వం ముందుకు వెళ్తుందని అన్నారు. 6 గారంటీలలో ప్రధానమైనది ఇందిరమ్మ ఇండ్ల పథకం. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ఈ పథకంలో ఎలాంటి తప్పులు జరగకుండా ఇందిరమ్మ కమిటీ సభ్యుల తీర్మానం మేరకు అధికారుల క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం నిజమైన అర్హులకే ఇండ్లు ఇస్తారని వెల్లడించారు. కావున అర్హులు అయినవారు మీ ప్లాట్ కు సంబంధించిన పట్టా పత్రం లేదంటే ప్రాపర్టీ టాక్స్ కట్టిన రిసిప్ట్ అలాగే కరెంట్ బిల్లు ఏది ఉన్న దాని ఆధారంగా ఇల్లు మంజూరు అవుతుందని తెలిపారు. ఇప్పటికే గ్రామంలో 6 మందితో కూడిన ఇందిరమ్మ కమిటీ వేయడం జరిగిందన్నారు. వారు ఇచ్చిన సర్వే ఆధారంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయిస్తామని తెలిపారు..

# ఎస్సీ వర్గీకరణ కాగానే జాబ్ క్యాలెండర్ పరుగులు.

- **రామయ్య కోచింగ్ సెంటర్ బుక్ వెబ్ సైట్ ప్రారంభించిన డా. రియాజ్.**









దిల్సుక్నగర్ మే 1 (నగర నిజం)తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తికాగానే జాబ్ క్యాలెండర్ పరుగులు పెడుతుందని రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డా. రియాజ్ అన్నారు. గురువారం దిల్సుఖ్నగర్లోని రామయ్య కోచింగ్ సెంటర్ బుక్ వెబ్ సైట్ ను రామయ్య కోచింగ్ సెంటర్ డైరెక్టర్ సిరికొండ లక్ష్మీనారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రియాజ్ మాట్లాడుతూ ఉద్యోగాల కల్పన అనేది ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కాదు అని భవిష్యత్తు నిర్మాణంగా ప్రభుత్వం భావిస్తుందని అన్నారు. ఎస్సీ వర్గీకరణ, చిన్న చిన్న టెక్నికల్ ఇష్యూలను దాటి జాబ్ క్యాలెండర్ త్వరలో రాబోతుందని, జూన్ రెండో తేదీన ప్రభుత్వము తీపి కబురు నించబోతుందన్నారు. విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిరుద్యోగులకు అవసరమయ్యే పుస్తకాలు గ్రంథాలయాల్లో ఉన్నాయని, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. విద్యార్థులు కోరుకునే పుస్తకాలు పుస్తక రూపంలో ఆన్లైన్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు. గర్ గర్, గల్లి గల్లి, గావ్ గావ్ రీతిలో రామయ్య బుక్స్ ఆన్లైన్ గ్రూప్స్, పోలీస్, టేట్, డీఎస్సీ పరీక్షకు సంబంధించిన అన్ని పుస్తకాలు అందుబాటులో ఉంటాయాని తెలిపారు. ఏ గ్రామంలో, మారుమూల ప్రాంతంలో ఉన్న రామయ్య కోచింగ్ సెంటర్ బుక్ వెబ్ సైట్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం రామయ్య కోచింగ్ సెంటర్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నిరుద్యోగులు ఈ బుక్ వెటబ్ సైట్ ను సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డుపడ్డట్టు ఇందిరమ్మ ఇండ్లలో అవకతవకల్లు

- **సామాన్యుడు కల నెరవేరని ఇందిరమ్మ ఇల్లు**




ఖమ్మం: మే1,( నగర నిజం ప్రతినిధి ): ఏ గవర్నమెంట్ వచ్చిన ఎంతమంది నాయకులు మారిన,మ కలలు కలలు గా మిగిలిపోతున్నాయని. ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సారైనా ఈ గవర్నమెంట్ లైన ఇందరమ్మ ఇల్లు వస్తుందని ఎంతో కలగన్నాము మా సంతోషము ఆవిరి అయి నీరసం చెంది పోతున్నాము అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 26. 27.సంవత్సరాలు కిరాయి ఇళ్లలో జీవనం గడుపుతున్నామని రెక్కాడితే డొక్కాడని పరిస్థితి మా కుటుంబాలు, జీవిస్తున్నాయి ఎండన కా వాననక ఎంత కూలి పనికి వెళ్లిన కష్టమైన బ్రతుకులు మా కుటుంబాలు గడవడమే దిన దిన గండం అవుతుంటే వీటి అన్నిటికి తోడు ఇంటి కిరాయి కట్టలేనిదీన పరిస్థితిలో ఉన్నామని సామాన్య బీద ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు దేవుడు కరుణించిన పూజారి అడ్డుపడ్డట్టుగా కొంతమంది కార్యకర్తలు పేర్లు వచ్చిన వారి ఇండ్లకు అడ్డు పడుతున్నారని ఇటు పిల్లలను చదివించాలన్న సోమత లేక చదివించలేని పరిస్థితి నిత్యవసర సరుకులు పెరుగుదల కారణంగా సంసారం అనే జీవనం గడపలేకపోతున్నామని వీటి అన్నిటికీ తోడు ఇంటి కిరాయు పెరుగుదలలు వల్ల జీవనం గడపలేకపోతున్నామని నిరుపేదలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏ గవర్నమెంట్ వచ్చిన ఎంతమంది నాయకులు వచ్చిన మా తలరాతలు మార్చలేక పోతున్నారు.నాయకులకు అధికారం కూడా పెడితే మాకంటూ ఒక గూడు కలిపిస్తారని అనుకుంటే వాళ్ల మా మెప్పుకోసం వాగ్దానాలు చేసి పబ్బం గడుపుతున్నారని నిరుపేద ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు,

# కులగణన ప్రారంభించి,వివరాలు వెల్లడించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం

- **కులగణన చేస్తానన్నా మోదీకి, చేయాలని డిమాండ్ చేసిన రాహుల్ కు ధన్యవాదాలు**
- **కులగనన ఉద్యమానికి అండగా నిలబడ్డ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి అభినందించైనా బిసి సంఘాల నేతలు**





హైదరాబాద్ మే 1 (నగరనిజయం న్యూ స్) కులగణన ప్రారంభించి,వివరాలు వెల్లడించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామనీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. సచివాలయంలోని మీడియా పాయింట్ వద్ద బీసీ ఇంటలెక్చువల్ పోరం చైర్మన్ చిరంజీవులు తో కలిసి మాట్లాడారు. కులగణన చేస్తానన్నా మోదీకి, చేయాలని డిమాండ్ చేసిన రాహుల్ కు ధన్యవాదాలు కులగనన ఉద్యమానికి అండగా నిలబడ్డ సీఎం రేవంత్ రెడ్డిని కలిసి అభినందించినట్లు తెలిపారు.తెలంగాణలో చేసిన 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అమలు చేయాలని అఖిలపక్షంతో ఢిల్లీకి వెళ్లి కేంద్రంపై ఒత్తిడి తేవాలని సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించామన్నారు. ఈనెల 6న దేశవ్యాప్తంగా బైక్ ర్యాలీలు నిర్వహిస్తాం మనీ తీలిపారు.ఈ సందర్భంగా బీసీ కులగణనన కోసం సహకరించిన అఖిలపక్ష నేతలకు ధన్యవాదాలు తెలిపారు. మే రెండో వారంలో ఢిల్లీలో అఖిలపక్ష పార్టీలు, మేధావులతో సమావేశం నిర్వహిస్తామనీ, మే మూడో వారంలో కులగనకు మద్దతుగా నిలబడిన పార్టీలను, కులగణన చేయాలని నిర్ణయించిన కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తా మన్నారు.దేశవ్యాప్తంగా కులగనన జరగాలని దశాబ్దాలుగా బీసీలుగా పోరాటం చేస్తున్నామని బీసీలకు తోడుగా దేశంలోని కాంగ్రెస్ తో పాటుగా అఖిలపక్ష పార్టీలు ఉద్యమ శక్తులు అండగా నిలబడడం జరిగిందని దీంతో కేంద్ర ప్రభుత్వం పట్ల సానుకూల నిర్ణయం తీసుకుందని వారు అన్నారు కులగలనా ఉద్యమం దేశంలో ఆగిపోలేదని కులగల మొదలుపెట్టి కులదరణ పూర్తి వివరాలు ప్రభుత్వపరంగా వెల్లడించి బీసీలకు జనాభా దామాష్ ప్రకారం విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో రాజ్యాంగబద్ధమైన వాటా దక్కి వరకు ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోతామని వారు తెలిపారు దేశంలో కులదరణ జరిగేది లేదని సుప్రీంకోర్టుకు ఏకంగా ఆ బిడ్డ పెట్టు సమర్పించిన కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు ఆలస్యంగానైనా కులగరణ చేస్తామని నిర్ణయించడం అభినందనీయమని ఎందుకు ప్రత్యేక చొరవ చూపిన భారత ప్రధాని నరేంద్ర మోడీకి కేంద్ర క్యాబినెట్ కు అలాగే కులగరని ఏకైక ఎజెండాగా ముందుకు సాగిన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అలాగే లాలూ ప్రసాద్ యాదవ్ అఖిలేష్ యాదవ్, స్టాలిన్, రేవంత్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్, పూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షుడు తాటికొండ విక్రమ్ గౌడ్ బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షుడు కనకాల శ్యాం కురుమ బీసీ మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు బి మని మంజరి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొడుగు మహేష్ యాదవ్ బీసీ బీసీ కుల సంఘాల నేతలు వేముల వెంకటేష్ శేఖర్ ఉప్పర ప్రొఫెసర్ బాగయ్య అయేలి వెంకన్న, ఏలికట్టే విజయ్ కుమార్, దీటి మల్లయ్య, పిడికిలి రాజు కె.వి గౌడ్, నరేష్, ఈడిగ శ్రీనివాస్, జాజుల లింగం కౌల జగన్నాథం, కొండల్, తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే

- **జెండా ఎగురవేసిన నాయకులు.**
- **కార్మికులందరూ మే డే స్పూర్తితో వారి హక్కుల కోసం పోరాటం చెయ్యాలని పిలుపు.**



శంకర్ పల్లి. మే 1( నగర నిజం) శంకర్పల్లి పట్టణ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మే డే నిర్వహించారు. గురువారం రోజు శంకర్పల్లి పట్టణ కేంద్రంలో మున్సిపల్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం ఘనంగా జరిగింది.మేడే సందర్భంగా సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మల్లేష్ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంగన్వాడీ యూనియన్ జిల్లా కమిటీ సభ్యురాలు రాధా హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులందరూ మే డే స్పూర్తితో వారి హక్కుల కోసం పోరాటం నిర్వహించాలని అన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని కారల్ మార్క్స్ చెప్పిన సిద్ధాంతం ప్రకారం ఎర్రజెండా సిఐటియు పనిచేస్తుందని శంకర్పల్లి పట్టణ కేంద్రంలో మున్సిపల్ కార్మికుల సమస్యలపై సిఐటియు సమరశీల పోరాటాలు నిర్వహించిందని వారి వేతనాల పెంపు కోసం అనేక పోరాటాలు సిఐటియూ ఆధ్వర్యంలో చేశామని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు వ్యతిరేకంగా అనేక చట్టాలు తీసుకు వస్తున్నారని కేంద్ర ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చారని, ఇది కార్మికులను బానిసత్వంలోకి నెట్టేలా చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు బిసోల్ల రమేష్, ఉపాధ్యక్షులు సత్యం మోహన్ కృష్ణ సహాయ కార్యదర్శులు శ్రీకాంత్ లక్ష్మి మున్సిపల్ కార్మికులు అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అఖిలభారత సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

- **మేడే ఉత్సవాల్లో పాల్గొన్న ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి, దత్తు నాయక్**







మహేశ్వరం మే 01 (నగరనిజం) :కార్మికుల హక్కులకై రాజీలేని పోరాటాలు నిర్వహించేందుకు మరింత సన్నద్ధం కావాలని ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి దత్తు నాయక్ పేర్కొన్నారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం తుక్కుగూడ పరిధిలోని హార్డ్వేర్ పార్క్ ఫ్యాబ్సిటీ ఇండస్ట్రియల్ ఏరియా మంఖాల్ రంగనాయకుల కాలనీ తదితర ప్రాంతాల్లో కార్మికుల దినోత్సవం సందర్భంగా దత్తు నాయక్ జండా ఎగరేసి కార్మికులకు అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా దత్తు నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల జీతాలను పెంచకుండా అధిక ధరలు పెంచుతూ శ్రామికుల జీవితాలతో చెలగాటమాడుతుందని మండిపడ్డారు. ఈనెల 20వ తేదీన అఖిల భారత సార్వత్రిక సమ్మెలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. లేబర్ కోడ్ లను రద్దుచేసి కార్మికుల హక్కులను కాపాడాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కే రాజు శ్రీ దేవేంద్ర గౌడ్ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు





మేడిపల్లి,మే01(నగరనిజం):మేడిపల్లి మండలం బోడుప్పల్, పిర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్లలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు నిర్వహించడం జరిగినది.బోడుప్పల్ కార్పొరేషన్ పరిధి ఇందిరానగర్ కాలనీ, దేవేందర్ నగర్ కాలనీలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భగత్ సింగ్ నగర్ కాలనీలో పార్టీ సీనియర్ నాయకులు మేడే సందర్భంగా కార్మికులతో కలిసి జెండాలు ఎగరవేయడం జరిగినది. మేడే కార్యక్రమాన్ని ఉద్దేశించి రచ్చ కిషన్ జె లక్ష్మి లు మాట్లాడుతూ... ఈ కార్మిక దినోత్సవ ఆవిర్భావాన్ని ఏ ఒక్క దేశానికో, సంఘటనకో ముడిపెట్టలేం. కానీ 1886లో షికాగోలోని హే మార్కెట్లో జరిగిన కార్మికుల ప్రదర్శనే ఈ మేడే పుట్టుకకు పునాది వేసిందని చెబుతారు.కార్మికులకు ఎనిమిది గంటల పని విధానం గురించి నినదిస్తూ 1886, మే1న చాలామంది కార్మికులు పోరాటం చేపట్టారు. దానికి మద్దతుగా నాలుగు రోజుల తరవాత షికాగోలోని హే మార్కెట్లో చాలామంది ప్రదర్శన నిర్వహించారు. కానీ ఆ ప్రదర్శన ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో కొందరు కార్మికులు చనిపోయారు.ఆ సంఘటన అనంతరం 1889 నుంచి 1890 వరకు అనేక దేశాల్లో కార్మికుల ఉద్యమాలూ, నిరసన ప్రదర్శనలూచోటుచేసుకున్నాయి.1890, మే 1న బ్రిటన్లోని హైడ్ పార్క్లో చేపట్టిన ప్రదర్శనకు దాదాపు 3 లక్షల మంది కార్మికులు హాజరయ్యారు. రోజులో కేవలం 8 గంటలు మాత్రమే పనివేళలు ఉండాలన్నదే ఆ ప్రదర్శనలో పాల్గొన్న వారి ప్రధాన డిమాండ్.ఆ పైన అనేక యూరోపియన్ దేశాల్లో ఇదే నినాదంతో ప్రదర్శనలు జరిగాయి. క్రమంగా షికాగోలో జరిగిన కార్మిక ప్రదర్శనలో చనిపోయిన వారికి గుర్తుగా మే 1ని కార్మిక దినోత్సవంగాజరుపుకుంటున్నాము.ఈకార్యక్రమంలో మేడిపల్లి మండల కౌన్సిల్ సభ్యులు కె ప్రమీల, సిహెచ్ మాధవి, దండు రమేష్, కె మహాలక్ష్మి, బాపరాజు, భూతం అయిలయ్య, మహేశ్వరి, దండు మదర్, ఇస్తారి, సోమరాజు, బొందయ్య, నరసమ్మ ,పి ఆండాలు, రాజమ్మ, లక్ష్మమ్మ, జి నాగరాజు, శీను తదితరులుల పాల్గొన్నారు.

# చేతి రెడ్డి లింగారెడ్డికి శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి ఆహ్వాన పత్రిక అందజేసిన ప్రజ్ఞాపూర్ గౌడ సంఘం నాయకులు



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మే, 1,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ చేతి రెడ్డి లింగారెడ్డికి నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి ప్రతిష్ఠ, కళ్యాణం కు రావాలని ప్రజ్ఞాపూర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొలిశాల వెంకట్ గౌడ్, కొలిశాల రవి గౌడ్, మారగాని మల్లేశం గౌడ్ ,సత్యనారాయణ గౌడ్, భూసన్న హరికృష్ణ గౌడ్, కొలిశాల శ్రీనివాస్ గౌడ్ ,శివ గౌడ్, గౌడ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజ్ఞాపూర్ గౌడ సంఘం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి విరాళం అందజేసిన ఊడెం సారిక శ్రీనివాస్ రెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , మే, 1,(నగర నిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ గౌడ సంఘం నూతనంగా నిర్మించిన శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి యాభై ఒక్క వేల రుపాయల విరాళం అందజేసిన ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మామిండ్ల రమేష్ ,గౌడ్ కొలిశాల శ్రీనివాస్ గౌడ్, అంకూరి ఉపేందర్ గౌడ్, మామిండ్ల సురేష్ గౌడ్ ,భూసన్న వరప్రసాద్ గౌడ్, కొలిశాల శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళిని కలిసిన వంగపల్లి అంజయ్య స్వామి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, మే, 1,(నగరనిజం): గజ్వేల్ పట్టణంలోని తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి స్వగృహంలో వారిని గురువారం మర్యాద పూర్వకంగా కలిసిన యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు , వాసవి ఉపాసకులు ఆధ్యాత్మిక వేత్త వంగపల్లి అంజయ్య స్వామి ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ రాజమౌళినీ మర్యాద పూర్వకంగా కలిసి శ్రీశైలం మల్లికార్జున స్వామి లడ్డు ప్రసాదం అందజేయడం జరిగిందని అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ గా విధులు నిర్వహించిన రాజమౌళి అభిందనీయుడు అని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించిన ఆర్యవైశ్య నాయకుడు రాజమౌళి నాచారం దేవస్థానం వాసవి కన్యకా పరమేశ్వరి నిత్యాన్నదాన సత్రం, గౌరవ అధ్యక్షులుగా కొనసాగుతూ మంచి పేరు తెచ్చుకున్న రాజమౌళి పలువురికి ఆదర్శం అని అన్నారు.

నగరనిజం
2 శుక్రవారం,మే,2025

# శంషాబాద్ విమానాశ్రయంలో బంగారం స్మగ్లింగ్ గుట్టు రట్టు

- విమానాశ్రయం గ్రౌండ్ క్లియరెన్స్ సిబ్బందితో కలిసి గోల్డ్ స్మగ్లింగ్ కు ప్రయత్నించిన నిందితుడు
- మాటు వేసి నిందితుల ఆట కట్టించిన డీఆర్ఐ అధికారులు
- 3.46 కోట్ల విలువైన బంగారం పట్టివేత
- 3500 గ్రాముల బంగారు బిస్కెట్లు స్వాధీనం
- దుబాయ్ నుండి హైదరాబాద్ వచ్చిన గోల్డ్ స్మగ్లర్






రాజేంద్రనగర్, మే 1(నగరనిజం ప్రతినిధి):శంషాబాద్ విమానాశ్రయాన్ని అడ్డాగా చేసుకొని గోల్డ్ స్మగ్లింగ్ కు ప్రయత్నించిన నిందితుల ఆట కట్టించారు డీఆర్ఐ అధికారులు. గోల్డ్ స్మగ్లర్ తో పాటు అతనికి సహకరించిన ఇద్దరు విమానాశ్రయం గ్రౌండ్ క్లియరెన్స్ సిబ్బందిని అదుపులోకి తీసుకున్న డీఆర్ఐ అధికారులు.... నిందితుల వద్ద నుండి సుమారు మూడున్నర కోట్ల విలువచేసే 3500 గ్రాముల బంగారు బిస్కెట్లను స్వాధీనం చేసుకున్నారు. సంచలనం సృష్టించిన ఈ ఘటన శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో బుధవారం రాత్రి జరిగింది.డీఆర్ఐ అధికారుల కథనం ప్రకారం గోల్డ్ స్మగ్లింగ్ కు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. దుబాయ్ నుండి హైదరాబాద్ వచ్చిన గోల్డ్ స్మగ్లర్.... 30 బంగారు బిస్కెట్లను తీసుకొచ్చాడు. అయితే బంగారం అక్రమ రవాణాపై పక్కా సమాచారం అందుకున్న డీఆర్ఐ అధికారులు అప్పటికే శంషాబాద్ విమానాశ్రయంలో మాటు వేశారు. అయితే విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులకు దొరికిపోతానని గ్రహించిన సదరు స్మగ్లర్... దుబాయ్ నుండి తీసుకొచ్చిన 30 బంగారు బిస్కెట్లను శంషాబాద్ విమానాశ్రయం లో గ్రౌండ్ క్లియరెన్స్ ఉద్యోగం చేస్తున్న యువకులకు అందజేశాడు. దీంతో గ్రౌండ్ క్లియరెన్స్ సిబ్బంది ఎంచక్కా బంగారు బిస్కెట్లను తీసుకొని విమానాశ్రయం లోపల నుండి బయటకు వచ్చారు. ఈ మేరకు స్మగ్లర్ బయటికి రాగానే పార్కింగ్ ఏరియాలో బంగారు బిస్కెట్లను అందజేయడానికి ప్రయత్నించారు. అయితే నిందితుల కదలికలను ఎప్పటికప్పుడు వాచ్ చేస్తూ వచ్చిన డీఆర్ఐ అధికారులు.... రెడ్ హ్యాండెడ్ గా గోల్డ్ స్మగ్లర్ ఆట కట్టించారు. ఈ మేరకు నిందితుల వద్ద నుండి 3.46 కోట్ల విలువచేసే 3500 గ్రాముల 30 బంగారు బిస్కెట్లను స్వాధీనం చేసుకున్నట్లు డీఆర్ఐ అధికారులు గురువారం నాడు ప్రకటించారు.గోల్డ్ స్మగ్లర్ తో పాటు అతనికి సహకరించిన ఇద్దరు విమానాశ్రయం గ్రౌండ్ క్లియరెన్స్ సిబ్బందిని సైతం అరెస్టు చేసి బంగారం అక్రమ రవాణా కింద కేసులు నమోదు చేసినట్లు డీఆర్ఐ వెల్లడించారు. అయితే పట్టుబడ్డ గోల్డ్ స్మగ్లర్ విమానాశ్రయం గ్రౌండ్ క్లియరెన్స్ సిబ్బందితో కలిసి ఎంత కాలం నుండి ఈ దందా కొనసాగిస్తున్నాడు, వీరికి ఇంకా ఎవరెవరితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి అనే కోణంలో డీఆర్ఐ అధికారులు లోతుగా దర్యాప్తు సాగిస్తున్నారు. ఎయిర్పోర్ట్ గ్రౌండ్ క్లియరెన్స్ సిబ్బంది గోల్డ్ స్మగ్లర్ తో కలిసి బంగారం స్మగ్లింగ్ కు ప్రయత్నించడం శంషాబాద్ విమానాశ్రయంలో పెను సంచలనం సృష్టించింది.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను తనిఖీ చేసిన ఎంపీడీవో

- స్వాయపల్లి గ్రామానికి 30 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ప్రభుత్వం



మే 1, (నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలంలోని బస్వాయిపల్లి గ్రామంలో మొదటి విడత కింద 30 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయి.ఈ సందర్భంగా ఇండ్ల లబ్ధిదారులను తనిఖీ చేసేందుకు చేసేందుకు మండల అధికారులు గ్రామంలో గురువారం పర్యటించి వివరాలు సేకరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్ రావు గారు,పంచాయతీ రాజ్ ఎఈ రాఘవేంద్ర,పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్ రెడ్డి, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సోలిపేట సతీష్ రెడ్డి



అక్బర్ పేట భుంపల్లి మండలం, మే , 1,(నగరనిజం): చిట్టాపూర్ గ్రామంలో మే డే సందర్భంగా కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎగురవేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వారితో పాటు బిఆర్ఎస్ జిల్లా నాయకులు ర్యాకం శ్రీరాములు,మంతూరి శ్రీనివాస్,పోతనక రాజు,నవాత్ విఠల్,జంగి సత్యనారాయణ,కోడూరు పర్శరాములు,భవన నిర్మాణ సంఘం సభ్యులు రెడ్డి బాల్ నర్సింలు, సిద్ధమైన మహేష్,రెడ్డి రవి,మంతురి వెంకటి,జబ్బురు రమేష్,ప్రభాకర్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవానికి రావాలని సోలిపేటని ఆహ్వానించిన గౌడ సంఘం నాయకులు



దుబ్బాక మండలం ,మే, 1,(నగరనిజం): రగోతంపల్లి గ్రామంలో జరిగే మహా రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవానికి విచ్చేయాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు సోలిపేట సుజాత రామలింగారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పత్రికని ఇచ్చి ఆహ్వానించిన గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే గజ్వేల్‌కు మంత్రి “తుమ్మల” రాక

- డిసిసి అధ్యక్షులు తూముకుంట నర్సారెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్,మే, 1,(నగర నిజం): రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు త్వరలోనే గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గురువారం కొండపాక, వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్లతో కలిసి మంత్రిని గజ్వేల్ నియోజకవర్గ పర్యటనకు ఆహ్వానించారు. దీంతో స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఈనెల 10వ తేదీలోపు గజ్వేల్ పర్యటనకు రానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయా మార్కెట్ కమిటీల సన్మాన కార్యక్రమంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి చెప్పారు. మొదటగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మార్కెట్ కమిటీ చైర్మన్లు శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్, వైస్ చైర్మన్ ప్రభాకర్ గుప్త లు పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించగా, నాయకులు సాజిద్ బేగ్, రాజేశ్వర్ గుప్త, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మేడే సందర్భంగా కార్మికులకు సన్మానం



బడంగ్పేట్ మే 1 (నగర నిజం)బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 19 వ డివిజన్ మల్లికార్జున కాలనీ కమిటీ హాల్ లో అన్ని కాలనీవాసులు కలిసి విద్యుత్, పారిశుద్ధ్య, మరియు వాటర్ వర్క్స్ శ్రామికులకు శాలువాగప్పి సన్మాన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న 19 వ వార్డు డివిజన్ బిజెపి అధ్యక్షులు (బిట్టు) విజేందర్ కుమార్, డివిజన్ కార్యదర్శి ఇరువెంటి శ్రీనివాస్, బిడియల్ కాలనీ అధ్యక్షులు గులాబ్ సింగ్, సాయి నగర్ కాలనీ హనుమాన్ టెంపుల్ అధ్యక్షులు విజయ యాదవ్, మల్లికార్జున కాలనీ అధ్యక్షులు భీమ్రావు శశిధర్, కార్యదర్శి రుద్ర ఆనంద్, జగదీశ్ చారి, అరవరాజు, అనిల్ కుమార్, వెంకటసుబ్బయ్య, పాస్తం శంకర్, కే మహేందర్, ఎంవి వెంకట్రావు, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ బహదూర్ అలీ మక్తా లో యువతి అనుమానాస్పద మృతి..?

- ఇంట్లో చీరతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ పూజ
- 9 ఏళ్ల క్రితం సాయి కిరణ్ ను ప్రేమ వివాహం చేసుకున్న పూజ
- అనుమానాస్పద మృతికింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఆర్.జి.ఐ.ఏ పోలీసులు
- ఉస్మానియా ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తున్న మృతురాలు పూజ
- పూజ సాయి కిరణ్ దంపతులకు ఇద్దరు సంతానం
- రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ లో ఉద్యోగం చేస్తున్న భర్త సాయికిరణ్




రాజేంద్రనగర్, మే 1(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని బహదూర్ అలీ మక్తా కాలనీలో ఓ వివాహిత యువతి అనుమానాస్పద స్థితిలో ఆత్మహత్యకు పాల్పడింది. ఉస్మానియా ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తున్న మృతురాలు పూజ... ఇంట్లో అనుమానాస్పద స్థితిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన గురువారం రోజు చోటుచేసుకుంది. మృతురాలి కుటుంబ సభ్యులతో పాటు శంషాబాద్ ఆర్.జి.ఐ.ఏ పోలీసుల కథనం ప్రకారం ఈ ఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా లోని మొయినాబాద్ ప్రాంతానికి చెందిన మృతురాలు బంటు పూజ శంషాబాద్ పరిధిలోని బహదూర్ అలీ మక్తా కాలనీకి చెందిన సాయి కిరణ్ గత తొమ్మిదేళ్ల క్రితం ప్రేమించి ప్రేమ వివాహం చేసుకున్నారు.మృతురాలు పూజ ఉస్మానియా ఆసుపత్రిలో ఉద్యోగం చేస్తుండగా సాయికిరణ్ రాజేంద్రనగర్ జీహెచ్ఎం సీ లో ఉద్యోగం చేస్తున్నారు. వీరికి ధనుష్ (7), దన్షిత (5) అనే ఇద్దరు సంతానం ఉన్నారు. అయితే ఏం జరిగిందో ఏమో తెలియదు గానీ గురువారం ఉదయం ఉద్యోగానికి వెళ్ళిన పూజ సాయంత్రం ఇంటికి వచ్చాక పిల్లలను బయటకు పంపించి చీర కొంగుతో ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. అయితే పూజ మృతి పై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు శంషాబాద్ ఆర్ జి ఐ ఏ పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. పూజ ఆత్మహత్య చేసుకోవాల్సిన పరిస్థితులు లేవని కుటుంబ సభ్యులు పోలీసులకు వివరించారు. ఈ నేపథ్యంలో మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మే డే సందర్భంగా మున్సిపల్ కార్మికులకు సన్మానం

- 6 వ చలివేంద్ర ప్రారంభం




బి.యన్.రెడ్డి నగర్ /నగర నిజం : ఎల్బీనగర్ నియోజకవర్గంలోని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ సచివాలయనగర్ ప్రాంతంలో మే డే సందర్భంగా మున్సిపల్ కార్మికులకు చిరు కానుకలు అందించి సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది.బి.ఎన్.రెడ్డి టిడిపి కార్పొరేటర్ అభ్యర్థి గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కార్మికులకు స్వీట్లు పంపిణీ చేశారు. అదే సమయంలో గౌతమి నగర్ వై జంక్షన్ చౌరస్తాలో 6వ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు.గత 10 సంవత్సరాలుగా ఇదే ప్రదేశంలో గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నారు. ఈ సంవత్సరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి వెంకటేశ్వరరావు, మాకం శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై మజ్జిగ పంపిణీతో చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో నాయకులు శేఖర్, నాగరాజు, ప్రకాష్ రెడ్డి, సంతోష్ గుప్తా, మహేష్, మల్లేష్, శివ శ్రీనివాస్, సుధీర్, గిరి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో మండల క్రియాశీలక కార్యకర్తల సమావేశం



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ,మే, 1,(నగర నిజం): రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మెదక్ ఎంపీ శ్రీ మదవనేని రఘునందన్ రావవు, జిల్లా రథ సారథి భైరి శంకర్ అన్న ఆదేశాల మేరకు మండల పరిధిలోని పిడిచేడ్ గ్రామంలో మండల ముఖ్య నాయకు సమావేశం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంకీ ముఖ్య అతిథిగా రాష్ట్ర నాయకులు నందన్ గౌడ్ పాల్గోన్నరు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం దిశగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని అదేవిధంగా దేశవ్యాప్త జనగణనతో పాటు కులగణన చేయాలని కేంద్ర ప్రభుత్వం లోని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయం హర్షించదగ్గ విషయం అని మొన్న జమ్మూ కాశ్మీర్ జరిగిన తీవ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని రాబోయే రోజుల్లో ఖచ్చితంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ పాకిస్తాన్ పై తగిన చర్యలు తీసుకుంటారని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ లు ఎల్కంటి సురేష్, బండారి మహేష్ సీనియర్ నాయకులు వాంజరి రాజు, బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు మణే శేఖర్,మండల నాయకులు ఇప్ప స్వామి, బాలయ్య,కర్ణల శ్రీనివాస్ , బోయిని సత్యం, ప్రభాకర్, భీం కూమార్,భాస్కర్ రెడ్డి,శ్రీకాంత్ గౌడ్, మహేష్ చారి, అనిల్,వినోద్, అరవింద్, కూమార్ గౌడ్,సాయికిరణ్,స్వామి , లక్షణ్ రెడ్డి ,మురారి లక్ష్మణ్, బాలకోటి,శ్రావణ్,అంజగౌడ్,రాజు , కనకరాజు,ప్రభు, అరవింద్ రెడ్డి,రాములు,చందు, నవీన్, శ్యాం,రాజు,కనకరాజు, నాగరాజు, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

నగరనిజం

2 శుక్రవారం,మే,2025

# -హక్కుల సాధన కోసం పోరాటాలే శరణ్యం - పానుగంటి పర్వతాలు

- శంషాబాద్ లో ఘనంగా మేడే సంబరాలు
- సంబరాల్లో పాల్గొన్న కామ్రేడ్స్ పానుగంటి పర్వతాలు, నర్రాగిరి
- శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద పథకాన్ని ఆవిష్కరించిన సీపీఐ జిల్లా కార్యదర్శి పానుగంటి పర్వతాలు
- కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపిన పానుగంటి పర్వతాలు, నర్రాగిరి



రాజేంద్రనగర్, మే 1(నగరనిజం ప్రతినిధి):దీర్ఘకాలికంగా అపరిష్కృతంగా ఉన్న డిమాండ్ల సాధన కోసం కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాలని సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి, ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు. మే డే స్ఫూర్తితో కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు.రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం నాడు సీపీఐ మండల కార్యదర్శి నర్రా గిరి ఆధ్వర్యంలోమే డే సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు పార్టీ జిల్లా కార్యదర్శి, రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ మేరకు పానుగంటి పర్వతాలు ఏఐటియుసి పథకాన్ని ఆవిష్కరించి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ.... మే డే స్ఫూర్తితో కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పాలకుల మెడలు వంచాలంటే పోరాటాలు ఒక్కటే శరణ్యమని పానుగంటి పర్వతాలు అభిప్రాయపడ్డారు. శ్రమజీవులకు అండగా నిలిచింది ఒక్క కమ్యూనిస్టులేనని ఆయన గుర్తు చేశారు. ఎర్రజెండా నీడన కార్మికులు పోరుబాటకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు రాచమల్ల యాదగిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు అన్నెపు ప్రభు, మండల అధ్యక్షుడు రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడుతాం

- మే డే సందర్భంగా జండా ఆవిష్కరించిన విజయలక్ష్మి పండిత్



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 1::మే డే సందర్భంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా తాండూరు మున్సిపల్ కార్యాలయం ముందు, పెన్నా సిమెంట్ కంపెనీముందు యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు, సిపిఐ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి పండిత్ జెండా ఎగర వేశారు. ఈ సందర్భంగా ఆమె కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కార్మికుల కోసం నిరంతరం పోరాడుతామన్నారు. యూనియన్ ఆధ్వర్యంలో తాండూర్ ప్రాంతంలో కార్మికుల హక్కులను సాధించడం జరిగిందని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి రవీందర్, పాండు, గోపాల్ రెడ్డి, సురేష్ ,అజయ్ రామ్ , రాజేందర్, జగదాంబ, విజ య్, ముత్తెప్ప, గోపాల్, నర్సిములు, అశోక్ తది తర కార్మికులు పాల్గొన్నారు.

# లక్ష్మయ్య గౌడ్ దశదినకర్మలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి

- సీనియర్ నాయకులు, తాండూర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దోళ్ల ఆనంద్ కుమార్‌లి



నగర నిజం తాండూర్ ప్రతినిధి మే 1::: వికారాబాద్ జిల్లా తాండూర్ మండలంం చేనిగేష్పూర్ హనుమాన్ మందిర్ మాజీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ తండ్రి లక్ష్మయ్య గౌడ్ దశదినకర్మలో పాల్గొని సానుభూతి తెలియజేస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి సీనియర్ నాయకులు, తాండూర్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దోళ్ల ఆనంద్ కుమార్. ఆయనతోపాటుఎమ్మార్పిఎస్, ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు నర్సిములు, సత్యనారాయణ గౌడ్, యోగానంద్, టి. అంజయ్య , నరేష్ తదితరులు ఉన్నారు.

# కార్మికుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మే డే వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న - గొట్టిముక్కల పాండురంగారవు



కూకట్పల్లి మే 01,(నగర నిజం ప్రతినిధి నగేష్) :ప్రపంచ కార్మికుల దినోత్సవం సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ సంక్షేమ మండలి ఆధ్వర్యంలో ద్వారాక నగర్ లో మే డే వేడుకల్లో భాగంగా ముఖ్య అతిధి గా తెలంగాణ రాష్ట్ర చలాన చిత్ర వాణిజ్య మండలి కార్యవర్గ సభ్యుడు గొట్టిముక్కల పాండురంగ రావు పాల్గొన్నారు. తెలంగాణ సినిమా రచయితల సంఘం అధ్యక్షులు పులి అమృత్ గౌడ్, జిల్లా సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు భాస్కర్. నాయకులు అశోక్,శోభన్, క్రిష్ణ, భాజీ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాండురంగరావు మాట్లాడుతూ, కార్మికుడు తన చెమట చుక్కలను, రక్త మాంసాలను కరిగించి పని చేస్తేనే ఈ ప్రపంచం ముందుకు సాగుతుంది. వారి శ్రమకు తగిన గుర్తింపు ఇస్తూ జరుపుకునే పండుగే కార్మిక దినోత్సవం. మే డే కార్మికుల ఐక్యత, పోరాటాలకు నిదర్శనంగా నిలుస్తుంది. కార్మికులు పోరాడి సాధించిన రోజు ఈరోజు ప్రతి ఒక్కరికి గొట్టిముక్కల పాండురంగారావు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేశారు .


# నలంద కాలేజీ మూసివేయడంతో ఆందోళనకు గురైన డిగ్రీ విద్యార్థులు..



మెదక్ బ్యూరో నగర నిజం తూప్రాన్, మే 1:మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని నలంద కాలేజీలో సమయానికి కాలేజీ ఓపెన్ చేయకపోవడంతో డిగ్రీ సెమిస్టర్ ఫైనల్ ఇయర్ పిల్లలు ఆందోళనకు గురయ్యారు, విద్యార్థుల తల్లిదండ్రులు లక్ష రూపాయలు వెచ్చించి పిల్లల భవిష్యత్తు పాటుపడుతుంటే యాజమాన్యాలు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టుగా సమయానికి కాలేజీకి ఓపెన్ చేయకపోగా యాజమాన్యం మాకు ఏ విషయం తెలియదు అంటూ ఫోన్ చేసి స్విచ్ ఆఫ్ చేసి ఉంచడం సోషనీయం పరిస్థితిని గమనించిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగారు. విద్యశాఖ అబ్జర్వేషన్ అధికారి కేంద్రాన్ని సందర్శించి పూర్తి విషయాన్ని అడిగి తెలుసుకున్నారు, అనంతరం తూప్రాన్ ఎమ్మార్వో విజయలక్ష్మి పరీక్ష కేంద్రానికి వచ్చి పూర్తి విషయాన్ని ఆరా తీస్తూ పై అధికారులకు తెలియజేస్తూ విద్యార్థులను పరీక్షలు రాసేలా చొరవ చూపారు...

# హయత్ నగర్ డివిజన్ పెద్దమ్మ తల్లి చౌరస్తాలోని శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం ఆరవ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు





నగరనిజం: హయత్ నగర్ డివిజన్ పెద్దమ్మ తల్లి చౌరస్తాలో ఉన్న శ్రీశ్రీశ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం ఆరవ వార్షికోత్సవ మహోత్సవ వేడుకలు గురువారం రోజున అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహోత్స వేడుకల్లో ముఖ్య అతిథులుగా ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్లాపూర్మెట్ ఎమ్మార్వో సుదర్శన్ రెడ్డి తదితరులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు అనంతరం కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమాన్ని హయత్ నగర్ ముదిరాజ్ సహకార సంఘం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సంవత్సరం నిర్వహించిన వేడుకలు విశేషంగా భక్తుల మనసులను ఆకట్టుకున్నాయి.ఉదయం నుండే ఆలయం పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారికి మంగళ స్థానాలు, అభిషేకం, అలంకరణ, గణపతి పూజ, స్వస్తి పుణ్యావచనం, నవగ్రహ పూజ, పుష్పార్చన, పారాయణం నిర్వహించారు. అనంతరం పంచ బోనాలతో ముదిరాజ్ సహకార సంఘం హయత్ నగర్ కార్యాలయం నుండి అమ్మవారికి బోనాలు సమర్పించారు. బోనాల ఊరేగింపు ఘనంగా సాగింది.మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారికి మహా నైవేద్యం సమర్పించి మంగళహారతులు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. సాయంత్రం పుష్పార్చన, కుంకుమార్చన, మళ్లీ మహా నైవేద్యం, మంగళహారతులు నిర్వహించడంతో ఆలయం శోభాయమానంగా మారింది.భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి కృపకు ధన్యులయ్యారు. సంఘం సభ్యులు, స్థానికులు, యువకులు సంయుక్తంగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ అకిటి బాలరాజు ముదిరాజ్, యూత్ ప్రెసిడెంట్ లింగం సందీప్ ముదిరాజ్,జనరల్ సెక్రెటరీ నీరుడు రఘునాథ్ ముదిరాజ్, దాసర మోని కృష్ణ ముదిరాజ్, పిడుగు సురేష్ ముదిరాజ్, గొడుగు రమేష్ ముదిరాజ్,గొడుగు చైతన్య ముదిరాజ్,లింగం శ్రీనివాసు ముదిరాజ్,నీరుడు రాజ్ కుమార్ ముదిరాజ్,గూడాల మల్లేష్ ముదిరాజ్,గొడుగు శ్రీరాములు ముదిరాజ్,గూడాల రాములు,ముదిరాజ్ నీరుడు దన్ పాల ముదిరాజ్, గువ్వల శ్రీకాంత్ ముదిరాజ్, నిరుడు రాజు ముదిరాజ్, గొడుగు చైతన్య ముదిరాజ్,గువ్వల శ్రీకాంత్ ముదిరాజ్ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# కొత్వాల్ గూడ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా చేవెళ్ల గిరి

- కొత్వాల్ గూడ గ్రామ పెద్దల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్న సభ్యులు
- నూతన అధ్యక్షుడు చేవెళ్ల గిరిని ఘనంగా సన్మానించిన స్థానిక నేతలు





రాజేంద్రనగర్, మే 1(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం (మాల) నూతన అధ్యక్షుడిగా చేవెళ్ల గిరి ఎంపికయ్యారు. అధ్యక్షుడు తో పాటు కమిటీ నూతన కార్యవర్గాన్ని సంఘం సభ్యులు ఎన్నుకున్నారు. ఈ మేరకు గురువారం నాడు శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కొత్వాల్ గూడ లో గ్రామ పెద్దల సమక్షంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చేవెళ్ల గిరి, ప్రధాన కార్యదర్శిగా చేవెళ్ల రాకేష్, కోశాధికారిగా పిల్లి రాహుల్ కుమార్, ఉపాధ్యక్షులుగా పత్యార రాములు, సిద్ధం విజయ్, సంయుక్త కార్యదర్శులుగా చెరుకుల శ్రీనివాస్ ను గ్రామస్తులు ఎన్నుకున్నారు. కొత్తగా ఏర్పాటైన కమిటీ సభ్యులను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నీరటి నరసింహ, చేవెళ్ల రాజేష్, పత్తి నర్సింగరావు, పత్యర శ్రీనివాస్, పంబాల చంద్రయ్య, పత్యార శేఖర్, ఆవుల బెంజమన్, చేవెళ్ల కృష్ణ, చేవెళ్ల రమేష్, పిల్లి ప్రేమ్ రాజ్, పత్యార ఎలీషా, నవీన్ కుమార్, ఆవుల ఖాలేబ్, పంబాల రాజు, చెరుకుల నరసింహ, చెరుకుల అంజయ్య తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# మే డే సందర్భంగా జెండాను ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి...



మెదక్ బ్యూరో నగర నిజం:తూప్రాన్, మే 1:మెదక్ జిల్లా తూప్రాన్ టోల్గేట్ వద్ద ప్రపంచ కార్మిక దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి. ముందుగా దండుపల్లిలోని ఐటిసి కంపెనీ, ఇండస్ మెడికేర్ కంపెనీల వద్ద జెండా ఆవిష్కరించారు, టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి రంగాలలో కార్మికులు, శ్రామికులు, లేకపోతే గనుక దేశ వ్యవస్థ పూర్తిగా స్తంభించి పోతుందని కార్మికుల శ్రమ అంత ఇంత కాదని ఏమిచ్చిన వారి రుణాన్ని తీర్చుకోలేమని కితాభిచారు. కార్మికుల విషయాలలో అధికార ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇందులో జాగృతి పాషా, నరేన్ రెడ్డి, ధర్మేందర్, గణేష్ గౌడ్, యూనియన్ జనరల్ సెక్రటరీలు రఘుపతి, అజార్, అప్సర్, రమేష్, తూప్రాన్ గడ్డి వెంకటేశ యాదవ్ యూత్ అధ్యక్షులు శశిభూషణ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మల్లారెడ్డి, నాగరాజుగౌడ్, సర్గల నరసింహులు, ఆబోతు వెంకటేష్ యాదవ్, రాము తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed Y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.(PRGI) .PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# పదవ తరగతి విద్యార్థులను అభినందించిన ఎంఈఓ



రాయికల్ (టౌన్ )మే 2(నగర నిజం ) పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను రాయికల్ ఎంఈఓ శ్రీపతి రాఘవులు గురువారం అభినందించారు. రాయికల్ పట్టణానికి చెందిన గాజంగి హరిణ శ్రీ 576 మార్కులు, జన్నారపు వర్ష 565 మార్కులు సాధించగా.. వారిని ఎంఈవో శాలువా కప్పి సన్మానించారు. విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత శాతం పెంచిన ఉపాధ్యాయులను అభినందించారు.

# వీర రాఘవరెడ్డిపై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

- గుర్తు తెలియని వ్యక్తుల దాడిలో గాయపడిన వీర రాఘవరెడ్డి
- మొయినాబాద్ పోలీస్ స్టేషన్లో కండిషనల్ బెయిల్ సంతకం పెట్టి వస్తుండగా ఘటన





మొయినాబాద్ మే 01 ( నగర నిజం) : రామరాజ్య ఆర్మీ పేరుతో హడాహుడి చేసిన వీర రాఘవరెడ్డిపై దాడి జరిగింది. చిల్కూర్ ఆలయ పూజరి రంగరాజన్ దాడి కేసుల్లో ప్రధాన నిందితుడిగా ఉన్న వీర రాఘవరెడ్డి ఇటీవలే అరెస్ట్ అయి బయటకు వచ్చారు. ఈ కేసుల్లో మొయినాబాద్ పోలీస్ స్టేషన్కు వెళ్లాడు . పోలీస్ స్టేషన్కు వెళ్లి తిరిగి వస్తుండగా ఓ టీస్టాల్ వద్ద ఆగాడు. అక్కడికి వచ్చిన 20 మందికి పైగా గుర్తు తెలియని దుండగులు దాడి చేశారు. వారి నుంచి తప్పించుకుని మొయినాబాద్ పోలీస్ స్టేషన్కు వచ్చిన ఆయన ఫిర్యాదు చేశారు ఆంధ్రప్రదేశ్ లోని కుప్పవరం జిల్లా కు చెందిన ఆయన రామరాజ్యం ఆర్మీ పేరిట సంస్థను ఏర్పాటు చేశారు. ఫిబ్రవరిలో అనుచరులతో కలిసి రంగరాజన్ ఇంటికి వెళ్లి దాడి చేశారు. తమ రామరాజ్యం స్థాపనకు మద్దతు ఇవ్వాలని భక్తులను తమ సంస్థలో చేర్చాలని ఒత్తిడి చేశాడు.రంగరాజన్ అంగీకరించకపోవడంతో దాడికి పాల్పడ్డారని ఆరోపణలున్నాయి. రంగరాజన్ దాడి ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం సీరియస్గా తీసుకుని అతని అనుచరులపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేశారు. క్రైం నంబర్ 76/2025 మొయినాబాద్ పోలీస్ స్టేషన్కు సంబంధించి కండిషనల్ బెయిల్ వాళ్ల గురువారం సాయంత్రం 3 గంటల ప్రాంతంలో ఇక్కడికి వచ్చిన్నట్లు తెలిపారు. సాయంత్రం 5 గంటల వరకే అక్కడే ఎస్సై, సీఐ లకు సహకరించి అక్కడి నుంచి బయలదేరి వస్తుంటే మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లిమిట్స్ ఓ హెూటల్ వద్ద 20 నుంచి 30 మంది గుండాలు కర్రలు,కత్తులతో దాడికి పాల్పడ్డారని వీర రాఘవరెడ్డి తన ఫిర్యాదులో పేర్కోన్నారు.అక్కడ ఉన్న హెూటల్ సీసీ కెమెరాల ఆధారంగా మాపై దాడికి పాల్పడిన వాహనాలను గుర్తించాలని ఆయన కోరారు.రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిల్కూర్ బాలజీ దేవాలయం ప్రధాన అర్చకులు రంగరాజన్పై వీర రాఘవ రెడ్డి పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. మొయినాబాద్ పోలీస్ స్టేషన్లో కండిషన్ బెయిల్పై ఉండడంతో గురువారం ఇక్కడికి వచ్చారు. పోలీస్ స్టేషన్ నుంచి తిరిగి వెళుండగా హిమయత్నగర్ ఓ హెూటల్ వద్ద టీ తాగేందుకు అగిన ఆయనపై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు 20మందికి పైగా ఆయన పై దాడి చేశారని పోలీస్లకు ఫిర్యాదు చేశారు. గత కొద్ది రోజుల క్రితం చిల్కూరు బాలాజీ దేవాలయం అర్చకులు రంగరాజన్పై ఆయన బృందం దాడిచేసింది. ఈ నేపథ్యంలో ఆయనపై మొయినాబాద్ పోలీస్ లో ఫిర్యాదులో చేయగా కేసు నమోదు చేశారు. దీంతో జైల్ జీవితం అనుభవించాడు. కోర్టు కండిషన్ బెయిల్ ఇవ్వడంతో గురువారం సాయంత్రం హైదరాబాద్ నుంచి మొయినాబాద్ పోలీస్ స్టేషన్కు సంతకం చేయడం కోసం ఇక్కడికి వచ్చాడు. గుర్తు తెలియని వ్యక్తులు టీ స్టాల్ వద్దకు వచ్చి వీర రాఘవరెడ్డిపై దాడికి పాల్పడ్డారు. ముక్కుమూడిగా ఒక్కసారిగా దాడి చేయడంతో వీర రాఘవరెడ్డికి రక్త గాయాలు అయ్యాయి. దాడికి పాల్పడిన వారు అందరు తెలుగు మాట్లాడిన్నట్లు , హిందు దేవాలయాల అర్చకులపై వీడు దాడికి పాల్పడుతాడా.. వాడ్నీ చుట్టూముట్టి బొక్కలు విరగొట్టండని అంటూ దాడికి పాల్పడిన్నట్లు తెలుస్తోంది. చివరి రోజు మొయినాబాద్పోలీస్ స్టేషన్లో సంతకం పెట్టడానికి రావడంతో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కాపు కాసి మరి దాడి చేసిన్నట్లు తెలుస్తోంది. వీర రాఘవరెడ్డిపైదాడికి పాల్పడిన వాళ్లు అందరు యువకులే, కాగా చేతులతో పిడిగుద్దులు, మరికొందరు కర్రలతో దాడి చేశారు. అయితే చివరి రోజు మొయినాబాద్ పోలీస్ స్టేషన్లో సంతకవం పెట్టడానికి వస్తాడని ముందే గుర్తించి దాడికి పాల్పడిన్నట్లు సమాచారం. చిల్కూర్ బాలాజీ అర్చకులు రంగరాజన్ అనుచరులే దాడికి పాల్పడిన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. అన్నీ మొయినాబాద్పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇదే విషయమై మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డిని వివరణ కోరగా ..వీర రాఘవరెడ్డిపై హిమయత్ నగర్ ఓ హెూటల్ వద్ద దాడి జరిగిన్నట్లు ఫిర్యాదు వచ్చిందన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. విచారణ చేస్తున్నాం.

# శ్రేష్ట ఆగ్రో ఫుడ్స్ లో మంచి క్వాలిటీతో సహజ సిద్ధంగా పండించబడిన ప్రొడక్ట్స్ లభ్యం





నాగోల్ /నగర నిజం : నాగోల్ డివిజన్ పరిధి సాయి నగర్ రోడ్ నెంబర్ 2 లో వ్యవస్థాపకులు పోరెడ్డి శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన శ్రేష్ట ఆగ్రో ఫుడ్స్ లో మంచి క్వాలిటీ తో సహజ సిద్ధంగా పండించబడిన ప్రొడక్ట్స్ లభిస్తున్నాయి. ఈ సందర్భంగా పోరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మావద్ద బియ్యం, గోధుమపిండి, రాగి, జొన్న పిండి, పప్పులు కంది, పెసర, మినప, గుంటూరు కారం, చిరుధాన్యాలు, అన్ని రకాల గానుగ నూనెలు, స్వచ్ఛమైన తేనే, దోశ పిండి, మిల్లెట్స్ (రైస్) మరియు పాత సన్న బియ్యం, అలాగే మా దగ్గర ప్రత్యేకంగా ఎలాంటి బియ్యం పిండి గాని ఎలాంటి మిశ్రమాలు కల్పకుండా పచ్చ జొన్నలతో తయారు చేయబడిన జొన్న రొట్టెలు అందుబాటు ధరల్లో మంచి క్వాలిటీ లో లభిస్తున్నాయని అన్నారు. ఐదు కిలోమీటర్ల పరిధిలోపు ఉచిత హెూమ్ డెలివరీ చేస్తామని అన్నారు. కావున పరిసర ప్రాంత ప్రజలు ఇక్కడికి విచ్చేసి మా ప్రొడక్ట్స్ ను కొనుగోలు చేయవలసిందిగా కోరారు. మరిన్ని వివరాల కోసం 81258 04444 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా సూచించారు.




# సిపిఐ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం సమితి ఆధ్వర్యంలో ఘనంగా మే డే వేడుకలు



నాగల్/నగర నిజం : సిపిఐ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం సమితి బాతరాజు నర్సింహ ఆధ్వర్యంలో మేడే 139వ ఉత్సవాలను ఘనంగా ఎస్ ఎ డాంగే భవన్ ఏఐటీయూసీ న్యూ నాగోల్ కార్యాలయంలో ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సిపిఐ ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి కామ్రేడ్ కామెడీ సామెడి శేఖర్ రెడ్డి అరుణ పథకాన్ని ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎల్బీనగర్ నియోజకవర్గం నాయకులు బోయినపల్లి రాములు గౌడ్ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి ముడతల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రేషన్ షాపులో సన్నబియ్యం పంపిణీ

## సికింద్రాబాద్ ఇన్చార్జ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్..





నగర నిజం, సికింద్రాబాద్, మే 1:రాష్ట్ర ప్రభుత్వం పేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో తీసుకువచ్చిన సన్న బియ్యం పథకం ఎంతో చేయూత ఇస్తుందని కంటెస్టేడ్ ఎమ్మెల్యే , ఇంచార్జ్ అదం సంతోష్ కుమార్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గములో ఐదు డివిజన్ లలో గురువారం నిరుపేద కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేదలకు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. బౌద్ధ నగర్ డివిజన్ సంజీవ పురంలోని లోని సన్నబియ్యం లబ్ధిదారు లలిత ఇంట్లో అదం సంతోష్ గురువారం భోజనం చేసి వారి కళ్ళల్లో ఆనందాన్ని చూశారు. అలాగే అడ్డగుట్ట డివిజన్ నార్త్ లాలగూడ పరిధిలో రేషన్ షాప్ ల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకురాలు దొమ్మాటి శివ కుమార్ నాగమణి పాల్గొని, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సికింద్రాబాద్ టికెట్ స్థానికులకే కేటాయిస్తే ఎలా ఉంటుందో తెలియజేస్తూ, అన్ని పథకాలను ప్రజల వద్దకు చేరుస్తూ, నిత్యం ప్రజల మధ్య ఉండే నాయకుడు కి "నిదర్శనం " ఆదం సంతోష్ కుమార్ అన్న అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో అబ్దుల్ ని సార్, మంద ప్రభాకర్, రమేష్, ఖలీల్ ( ముజ్జు ), టిప్పు, నబి, అంబాల సుశీల, మేకల లత, మరియా బొమ్మెన, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# ఎస్ఎస్సి ఫలితాల్లో వైదేహి డాల్ఫిన్ హై స్కూల్ ప్రభంజనం




నగర నిజం, సికింద్రాబాద్, మే 1 : తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఎస్ఎస్సి ఫలితాల్లో శాంతినగర్ లోని వైదేహి డాల్ఫిన్ హై స్కూల్ ఉత్తమ ఫలితాలను సాధించింది. ఎండి పరహానుల్లా 533, టి అక్షిత 529, ఎం షణ్ముఖ ప్రియా 522, అలీషా తపస్సు 509 రేష్మ బేగం 505 మార్కులు సాధించి స్కూల్ టాపర్లుగా నిలిచారు.ఈ ఏడాది టెన్త్ లో ఉత్తమ ఫలితాలు 93'/,సాధించడంపై పాఠశాల యజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్కూలు యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.

# తెలంగాణ పదవ తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యాసంస్థలకు విజయ కిరీటం

- రాష్ట్ర స్థాయిలో 594 మార్కులతో వి. రాజశ్రీ ప్రథమ స్థానం
- 71 మంది విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించి మెరిశారు
- విజయోత్సవంలో టపాకాయలు, బహుమతులతో సంబరాలు
- శ్రీ చైతన్య ఏజీఎం టి. సతీష్, ప్రిన్సిపల్ శ్రీనివాస్



వనస్థలిపురం / నగరనిజం :తెలంగాణ రాష్ట్ర పదవ తరగతి ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఘన విజయం సాధించాయి. రాష్ట్రవ్యాప్తంగా అత్యుత్తమ ఫలితాలను నమోదు చేసిన విద్యాసంస్థగా శ్రీ చైతన్య స్కూళ్లు మరోసారి తమ నైపుణ్యాన్ని నిరూపించుకున్నాయి. ఈ విజయగాథలో భాగంగా రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిగా వి. రాజశ్రీ 594/600 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచింది.వనస్థలిపురం బ్రాంచ్కు చెందిన ఎస్. అదితి 586 మార్కులతో తన ప్రతిభను చాటింది. అంతేకాక 580 మార్కులకుపైన ముగ్గురు విద్యార్థులు, 550 మార్కులకుపైన 22 మంది, 500 మార్కులకుపైన 71 మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలతో విజయ పథంలో ముందుకుసాగారు.ఈ సందర్భంగా శ్రీ చైతన్య ఏజీఎం టి. సతీష్ మాట్లాడుతూ, "పదవ తరగతి పరీక్షలతోపాటు ఐఐటీ, జేఈఈ, నీట్ వంటి అత్యున్నత స్థాయి పోటీ పరీక్షల్లోనూ శ్రీ చైతన్య విద్యార్థులదే పైచేయి. చదువులో నాణ్యత, పద్ధతిలో క్రమశిక్షణే మా విజయానికి మూలస్తంభాలు. రాష్ట్రానికే దేశానికీ గొప్ప విద్యార్థులను అందించడమే మా లక్ష్యం" అని తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను బహుమతులతో సత్కరించారు.పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్ మాట్లాడుతూ, "విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం కలిసి కట్టుగా పనిచేసిన ఫలితమే ఈ ఘన విజయం. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకుంటున్నాం" అని అన్నారు.విజయోత్సవం సందర్భంగా ఆర్.ఐ. వెంకట్ రెడ్డి, కోఆర్డినేటర్ జితేందర్, డీన్ మహేష్, ఏ.ఓ మల్లేష్, సి.బ్యాచ్ ఇంచార్జ్ రమేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షాతిరేకాలతో పాల్గొన్నారు. టపాకాయలు పేల్చి పాఠశాల ఆవరణలో పండుగ వాతావరణం నెలకొంది.విద్యార్థుల విజయంతో పాటు, సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్న శ్రీ చైతన్య సంస్థలు మళ్లీ ఒకసారి తమ శక్తిని నిరూపించుకున్నాయి. విద్యారంగంలో తమదైన ముద్ర వేస్తూ, దేశానికే గర్వకారణంగా నిలుస్తున్నాయని విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# హమాలీలకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్




ఆర్.కే.పురం/ నగరనిజం: ఆర్.కే.పురం డివిజన్‌లోని ఎన్.టి.ఆర్.నగర్ వ్యవసాయ మార్కెట్ వద్ద మేడే సందర్భంగా హమాలీల కోసం నాడీపీన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యం.గోపినాయక్ అధ్యక్షత వహించారు.సిఐటీయూ సరూర్‌నగర్ సర్కిల్ కన్వీనర్ మల్లెపాక వీరయ్య, సిఐటీయూ నాయకులు కట్ట శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ు ఎన్.టి.ఆర్.నగర్ వ్యవసాయ మార్కెట్ హమాలీలకు సిఐటీయూ ఆధ్వర్యంలో హమాలీ లైసెన్స్, యూనిఫామ్‌లు ప్రభుత్వంతో పోరాడి సాధించామని తెలిపారు.ఇండ్లు లేని హమాలీలకు ఇండ్లు కట్టించి ఇవ్వాలన్నారు. వయసు 50 సంవత్సరాలు దాటిన హమాలీలకు నెలకు రూ.10,000 పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. హమాలీ పిల్లలు పాఠశాలలు, కళాశాలల్లో చదువుతున్నప్పటికీ ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హమాలీలకు అన్ని విధాలుగా ఆర్థిక, సాంఘిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యండి షాలవొదీన్, పి.శ్రీను, ఎన్.రవి చంద్రయ్య, జి.సురేష్ పాల్గొన్నారు.

# సిపిఐ,ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మే డే ఉత్సవాలు




పెద్ద అంబర్పేట్ / నగరనిజం: ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు, అజ్మీరా హరి సింగ్ నాయక్ దాసరి ప్రసాద్ ఆధ్వర్యంలో...పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ గ్రామాలలో మే డే 139వ వేడుకల సందర్భంగా సిపిఐ పార్టీ మరియు ఏఐటీయూసీ కార్మిక సంఘం జెండాలు ఎగురవేసిన... సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ఆందోజు రవీంద్ర చారి అన్నగారు మాట్లాడుతూ చికాకో పట్టణం లో జరిగిన కార్మికుల లాంగ్ మార్చ్ లో తడిసిన ఎర్రజెండా నేటికీ 139 సంవత్సరాలు పూర్తి చేసుకున్నదని వారి త్యాగల ఫలితమే నేడు కార్మిక చట్టాలనీ గుర్తు చేశారు, నాటి కార్మిక చట్టాలను సరిగ్గా అమలుపరచకుండా పాలకులు కుట్ర పన్నుతున్నారని, కార్మిక సంక్షేమ బోర్డు నిధులను పక్కదారి పట్టిస్తున్నారని, వారికి రావాల్సిన బీమా సదుపాయం కల్పిస్తాలేరని, పోరాడి సాధించిన చట్టాలు తుంగలో తొక్కి, కార్మిక వ్యతిరేక నల్ల చట్టాలతో భయపెడుతున్నారని ఆవేదన చెందారు, ప్రస్తుత తరుణంలో దేశంలోని అన్ని వామపక్ష ఏకం కావాలని ఈ కార్యక్రమంలో... సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్.. ఏఐటీయూసీ నాయకులు :- కేతరాజు నరసింహ, పొన్నాల యాదగిరి, వట్టి నవనీత, కాటి అరుణ, ప్రజానాట్యమండలి కళాకారులు దిగోజు వేణుగోపాల్ చారి ఆధ్వర్యంలో ఆటపాటలతో అలరించారుమరియు కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు కార్మిక సంఘం సభ్యులు పొన్నాల యాదగిరి, యేశాల నర్సింహా, నిరంజన్, సుజాత, దేవమ్మ, పుల్లయ్య ఆటో యూనియన్ సభ్యులు ఈశ్వరయ్య, మధు,శంకర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.








MEGA CITY SCHOOL HAYATHNAGAR, HYD. LEARN TO SERVE


















## పదవ తరగతి ఫలితాల్లో 2025



**P. Subba Reddy**
Chairman

# మెగాసిటీ స్కూల్ గర్జన

## 100 శాతం ఉత్తీర్ణతతో రికార్డు







హయత్ నగర్ / నగరనిజం: హయత్ నగర్ మండలంలోని ప్రముఖ విద్యాసంస్థ మెగాసిటీ స్కూల్ పదవ తరగతి 2025 ఫలితాల్లో అత్యద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఈ పాఠశాల 100 శాతం ఉత్తీర్ణత సాధించడమే కాకుండా, అత్యధిక మార్కులతో జిల్లా స్థాయిలోనే విశేషంగా మెరిసింది. విద్యార్థులు సాధించిన ప్రతిఫలాలు పాఠశాల నిబద్ధతను, అధ్యాపకుల కృషిని ప్రతిబింబిస్తున్నాయి. హయత్ నగర్ డివిజన్ పరిధిలో 584 మార్కులు సాధించిన ఏకైక పాఠశాలగా మెగాసిటీ నిలవడం గర్వకారణం. ఈసారి 39 మంది విద్యార్థినీ విద్యార్థులు 500కి పైగా మార్కులు సాధించగా, 450కి పైగా మార్కులు సాధించినవారి సంఖ్య 19. అదే విధంగా 400 మార్కులకుపైగా సాధించిన వారు కూడా 19 మంది. ఈ అంకెలు పాఠశాల విద్యా ప్రమాణాలకు నిదర్శనంగా నిలిచాయి.విద్యార్థుల ఈ అపూర్వ విజయాన్ని పురస్కరించుకుని, మెగాసిటీ స్కూల్ డైరెక్టర్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ.. వీరంతా రాష్ట్ర స్థాయిలో కార్పొరేట్ స్కూల్ విద్యార్థులతో పోటీపడి ఉత్తమ ఫలితాలు సాధించారని మెగాసీటీ హై స్కూల్ డైరక్టర్ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. అధ్యాపకులు అందించిన బోధనే తమ స్కూల్ విద్యార్థులకు మెరుగైన ఫలితాలను తెచ్చిపెట్టిందని చెప్పారు. 100 శాతం ప్రతిభ కనబరచడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అంకిత భావం కలిగిన ఉపాధ్యాయులతో విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా తమ స్కూల్ పనిచేస్తుందని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను స్కూల్ యాజమాన్యం అభినందించారు. విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో విద్యాబోధన చేస్తున్నట్లు వివరించారు. కార్పోరేట్ స్కూల్స్ కు దీటుగా నాణ్యమైన విద్యను అందిస్తున్నామని పేర్కొన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును చక్కదిద్దాలనే లక్ష్యంతో తక్కువ ఫీజులతో విద్యను అందిస్తున్నామని చెప్పారు. క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం ద్వారానే జీవితంలో విద్యార్థులు ఉన్నత స్థితికి చేరుకోవడం సాధ్యమవుతుందని అన్నారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో చదివితే అత్యున్నత శిఖరాలను అధిరోహించవచ్చునని తెలిపారు.

ప్రిన్సిపల్ వాసు, వైస్ ప్రిన్సిపల్ స్వాతి, పదవ తరగతి అధ్యాపక బృందం ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. అందులో విజేతలైన విద్యార్థినీ విద్యార్థులను సత్కరించి శాలువాతో సన్మానించారు. వారి తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రిన్సిపల్ వాసు, వైస్ ప్రిన్సిపల్ స్వాతి, “ఇది కేవలం పరీక్షల్లో వచ్చిన ఫలితం కాదు. ఇది మా టీచర్ల అంకితభావం, విద్యార్థుల కృషి, తల్లిదండ్రుల మద్దతుతో సాధించిన సమిష్టి విజయం.

మెగాసిటీ స్కూల్ విద్యా ప్రమాణాలను నిరంతరం పెంపొందిస్తూ, ప్రతి విద్యార్థికి మెరుగైన భవిష్యత్తు నిర్మించే దిశగా పనిచేస్తోంది,” అని పేర్కొన్నారు.పాఠశాల భవిష్యత్ లక్ష్యాలపై చర్చిస్తూ, కొత్త విద్యా విధానాలను, శిక్షణా పథకాలను అమలు చేసి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించే దిశగా మెగాసిటీ స్కూల్ సాగుతోందని, “విద్యార్థులు కష్టపడి సాధించిన ఫలితాలివి. వారికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారం తోడైంది. భవిష్యత్తులోనూ మరింత అభివృద్ధి సాధించాలనే ఆకాంక్ష ఉన్నది” ఆయన తెలిపారు.



Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE